నవభూమి
www.navabhoomi.in
5 హైదరాబాద్
సోమవారం
08 । సెప్టెంబర్ । 2025

# ఏకం, రోటరీ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాదాలు కోల్పోయిన 110 మందికి ఉచిత కృత్రిమ పాదాలు

**మిర్యాలగూడ సెప్టెంబర్ 7:-** ఏకం యూఎస్ఏ స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహాయంతో మిర్యాలగూడ రోటరీ క్లబ్, ఖమ్మం రోటరీ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన శిబిరంలో 110 మందికి ఉచితంగా కృత్రిమ పాదములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ మల్లాది వాసుదేవ్, మిర్యాలగూడ రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు ప్రోగ్రాం చైర్మన్ రేపాల అంతయ్య, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ గౌరు దయాకర్, రంగా హరినాథ్ లు మాట్లాడుతూ జులై నెలలో పాదాల సైజుల ఎంపిక శిబిరంలో 110 మంది దివ్యాంగుల సైజులను సేకరించడం జరిగిందన్నారు. వారందరికీ పాదాలు ఉచితంగా ఏకం యూఎస్ఏ ఆర్థిక సహాయంతో అమర్చడం జరిగిందన్నారు. ఉచితంగా కృత్రిమ పాదాలను 1981 సంవత్సరం నుంచి ఏకం యూఎస్ఏ స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహాయంతో పంపిణీ శిబిరాలు నిర్వహిస్తున్నారని, నేటి వరకు సుమారు 3 కోట్ల 50 లక్షల రూపాయలతో 13,500 మందికి ఉచితంగా కృత్రిమ పాదాలు అందజేసి అమర్చినట్లు మాజీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మల్లాది వాసుదేవ్ తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం రోటరీ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షులు సాంబశివరావు, ఖమ్మం రోటరీ క్లబ్ అధ్యక్షులు వి.రామారావు, రైస్ మిల్లర్స్ కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్, మిర్యాలగూడ రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు మంచుకొండ వెంకటేశ్వర్లు, కుక్కడపు రామ్మూర్తి, మాశెట్టి సుదర్శన్, చిల్లంచర్ల రామారావు, క్లబ్ కార్యదర్శి రేపాల వాసవి, గంధం శ్రీనివాస్ పాల్గొన్నారు.



## వినాయకుని పూజల్లో శోభా యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్







**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 5:-**మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో, పట్టణంలోని పలు చోట్ల వినాయక చవితి ఉత్సవాల్లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ శుక్రవారం పాల్గొని స్వామివారికి పూజలు చేశారు. భక్తులకు అన్నప్రాసధ వితరణ చేశారు. శోభాయాత్రలో వినాయకుని ఊరేగిస్తున్న ట్రాక్టర్ ను నడిపి భక్తులలో ఉత్సాహం నింపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**భూదాన్ పోచంపల్లి నవభూమి సెప్టెంబర్ 7:** పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పానుగంటి లింగస్వామి అన్నారు. మండలంలోని ఇంద్రియాల గ్రామంలో ఆదివారం అనారోగ్యంతో చికిత్స పొందుతున్న శనిగారం శ్రీనివాస్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 32,500 మంజూరు కాగా అట్టి చెక్కుని ఆయన బాధితుడికి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్దం రాజేశ్వర్, భీమగోని రాజారాం, కేతావత్ వీరయ్య, ఎస్.కె రసూల్ ,జింక లక్ష్మయ్య, వెంకటేష్ ,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలి

### సిపిఎం మండల కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి



**భూదాన్ పోచంపల్లి నవభూమి సెప్టెంబర్ 7:** నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇల్లు లేని నిరుపేదలకు వెంటనే పంపిణీ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోనీ జిబ్లక్పల్లి పరిధిలోని బొర్రోని బావి సిపిఎం శాఖ సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిన ఇంతవరకు పంపిణీ చేయలేదని ఆయన అన్నారు. కాగా నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు కావస్తున్న ఇప్పటివరకు వాటిని పూర్తిస్థాయి నిర్మాణం చేయకుండా పేదలకు పంచకుండా నిరుపయోగంగా మార్చడం ఎంతవరకు సబమని ఆయన ప్రశ్నించారు. కాగా ఇచ్చిన వాగ్దానాలను ఇంతవరకు నెరవేర్చడంలో విఫలమవుతుందని వారు అన్నారు. అర్హులైన నిరుపేదలను ఎంపిక చేసి వెంటనే డబుల్ బెడ్ రూమ్ లను పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, మండల కమిటీ సభ్యులు సామజంగారెడ్డి, నాయకులు దయాకర్ రెడ్డి, సత్తిరెడ్డి ,సుధాకర్ రెడ్డి, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ నూతన మండల కమిటీ ఎన్నిక

**మిర్యాలగూడ సెప్టెంబర్ 7:-** ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం నల్గొండ జిల్లా మాడ్గులపల్లి మండల కమిటీ ఎన్నికను పార్టీ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తరి ఎల్లయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షునిగా జిల్లా నగేష్ మహారాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రవి, బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా క్రాంతి, మట్టయ్య, కార్యదర్శి సందీప్, కోశాధికారి చందు, కమిటీ సభ్యులుగా ప్రేమ్ సాగర్, మహేందర్, పరశురాం, కిరణ్, సుమంత్, కార్తీక్ లను నూతనంగా ఎన్నుకున్నారు.



### నియోజకవర్గంలో అన్ని శాఖల

# అభివృద్ధి నిర్మాణ పనులు పూర్తి చేయాలి



**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 7:-**మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో అన్ని శాఖలు చేపట్టిన పనులన్నీ సత్వరం పూర్తి చేయాలని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మున్సిపాలిటీ, పబ్లిక్ హెల్త్, ఎలక్ట్రికల్, ఇరిగేషన్, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి అధికారులతో ఆదివారం స్తానిక మునిసిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పలు శాఖల పనులపై రివ్యూ తీసుకొని వాటిని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అధికారులు ప్రతిఒక్కరు సామాజిక బాధ్యతతో పనిచేయాలనేది సమావేశ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.. మిర్యాలగూడ అధికారులు అంటే నిబద్ధత కలిగి ఉంటారనే సందేశం ప్రజల్లోకి తీసుకొని పోవాలన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు ఎంత చేసినా ప్రభుత్వం ఎంత చేసిన అధికారులు సక్రమంగా పనిచేయకపోతే వ్యవస్థలో మార్పులు రావన్నారు. రాజకీయ నాయకుల కంటే కూడా ప్రభుత్వ అధికారుల బాధ్యత చాలా ప్రధాన మైనదన్నారు. ప్రజాప్రతినిధులు కొంత కాలం మాత్రమే ఉంటారని పదవులు శాశ్వతం కాదు కానీ అధికారులు మాత్రం శాశ్వతంగా ప్రజల తరపున ఎ ౕ ని చ ే య ౕ ా లి ్ర ఉంటుందన్నారు. ఎవరైనా తమ డ్యూటీ సరిగా చేయకపోతే వెంటనే వారిపై%శ్రీ% కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అమృత్ 2.0 కింద 10 ఓవర్ హెడ్ ట్యాంకులు వీలైనంత త్వరగా నిర్మించాలన్నారు. ఎస్టీపి -1, ఎస్టీపి -2 పని చేసే స్థితిలో ఉండాలన్నారు. మునిసిపల్ పరిధిల్లో తాగునీటి పైప్‌లైన్ వేయబడుతుందన్నారు. రాజీవ్ చౌరస్తా వద్ద పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. బ్యూటిఫికేషన్ ఆఫ్ వర్క్స్ టీయు ఎఫ్ ఐ డి సి కింద పెండింగ్‌లో ఉన్న సుందరీకరణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయబడతాయన్నారు. మురుగమునిసిపాలిటీ కోసం మురుగునీటి గల్పర్ యంత్రం కొనుగోలు ప్రతిపాదించాలన్నారు. జాతీయ రహదారి మార్గంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఫ్లైఓవర్, సుందరీకరణ పనులు త్వరితంగా చేయాలన్నారు. రివ్యూ మీటింగ్ లో సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. వెంకటేశ్వర్లు, మునిసిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, డిఇఇ వెంకన్న, డిప్యూటీ డైరెక్టర్లు ఎంఇ అండ్ పి హెచ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి విద్యుత్, ఎఇలు, మేనేజర్, టీపిఎస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

### మాడ్గులపల్లి కెజిబివిలో

# సమయానికి పెట్టని ఉదయం టిఫిన్

◆ తక్షణమే ఎస్ఓపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్





**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 7:-** ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10:30 కు శ్రీనివాస్ నగర్ లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు ఎం.జగన్ నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో ఉన్న మాడ్గులపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినిలకు ఆదివారం రోజు ఉదయం 8 గంటలకు పెట్టాల్సిన టిఫిను 10 45 నిమిషాలకు పెట్టడం జరిగిందని తెలిపారు. నల్గొండ జిల్లాలో జిల్లా కలెక్టర్ ఇప్పటికీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ డ్రైవ్ చేస్తూ ఎప్పటికప్పుడు సందర్శిస్తున్న ఎస్ఓల తీరు ఏమాత్రం మారడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మాడ్గులపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులకు ప్రభుత్వ అందించే మెనూ ప్రకారం భోజనం అందించకుండా 9వ, పదో తరగతి విద్యార్థులతో చపాతీలు చేయించడం జరుగుతుందని ప్రభుత్వం నుంచి అందించే మెనూ ఏ మాత్రం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఓ రెగ్యులర్గా పాఠశాలలకు రాకపోవడం వచ్చి సంతకం పెట్టి డీఈఓ ఆఫీస్ లో మీటింగ్ ఉందని చెప్పి వెళ్తున్నట్టు పరిస్థితి. శ్రీనివాస్ నగర్ లో ఉన్న మాడ్గులపల్లి కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్ఓ విద్యార్థీనీలకు నాణ్యమైన భోజనం అందించకుండా విద్యార్థుల పెట్టాల్సిన మటన్, చికెన్, గుడ్లు, పండ్లు , స్నాక్స్ టెండర్ల వాళ్లు అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతుందని తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి టెండర్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులకు చేరవలసిన అన్ని వస్తువులను సకాలంలో చేరే విధంగా చూడాలని, విద్యార్థులకు సమయానికి టిఫిన్ పెట్టని వర్కర్లపై కనీసం పర్యవేక్షించని ఎస్ఓపై తక్షణం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. రెండు రోజుల కిందట విద్యాలయంలో ఇద్దరు వర్కర్ల మధ్య తీవ్ర తగాద జరిగి విద్యార్థుల ముందే ఇష్టానుసారం బూతులు మాట్లాడుకుంటున్నా అక్కడే ఉన్న ఎస్ఓ ఏమాత్రం పట్టించుకోకుండా నాకేమీ తెలియదన్నట్టు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి జిల్లా కలెక్టర్ కు నివేదిక అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వీరన్న, మిర్యాలగూడ మండల కార్యదర్శి మనీ కోటేష్ పాల్గొన్నారు

# పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట



**నేరేడుచర్ల సెప్టెంబర్ 07 నవభూమి ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో బీజేపీ సూర్యాపేట జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ, పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకున్నారని సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి గారు అన్నారు. ఈ సందర్భంగా మోదీ గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా శ్రీలతరెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళ్తోంది. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతోందన్నారు కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ గారి జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయి. ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదని అన్నారు. దసరా %-% బతుకమ్మ పండుగకు ముందే పేదలకు మోదీ గారి గిఫ్ట్. పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా, నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందని కొనియాడారు. ఇంటి అవసరమైన నూనె, పేస్టు, సబ్బు, షాంపూ, బేబీ డైపర్స్, ఇలా అన్నీ 18% నుంచి కేవలం 5%కి తగ్గించిందని, రోజువారీ అవసరాలపై భారీ ఉపశమనం లభించదని హర్షం వ్యక్తం చేసారు. ఇట్టి కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ, మండల అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి, గరిడేపల్లి మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు, పాలకీడు మండల అధ్యక్షుడు రమావత్ నరినాయక్, జిల్లా కౌన్సిల్ మెంబర్లు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, గుండ్రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ప్రార్ధన పోయిన విజయ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు బాల వెంకటేశ్వర్లు, తాళ్ల నరేందర్ రెడ్డి, కాటూరి శేషగిరిరావు, జూలూరి అశోక్, కాలం నాగయ్య, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, రామినేని కృష్ణయ్య, జనగల శ్రీనివాసు, చంద్రశేఖర్ రెడ్డి, మెట్టు మధుసూదన్ రెడ్డి, తాళ్లూరి రమేష్ నాయుడు, ఉరిమిళ్ళ రామ్మూర్తి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సమ్మట నాగరాజు, గుగులోతు రాజు నాయక్, చెరకు రాము, బుస్సా విమల, వేచూరి కృష్ణవేణి, కొప్పుల రాంరెడ్డి, జూలకంటి సందీప్, పుల్లంలా సైదులు, బండ్లపల్లి సైదులు, నర్సింగ్ నాగ సైదులు, కుక్కలకు లక్ష్మయ్య, హిందూజా, కొండ శ్రీను, మాలోత్ లక్ష్మణ్ నాయక్, అంబటి నాగేశ్వరరావు, రూపావత్ మగతా నాయక్, విద్యాసాగర్, నాగేశ్వరరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బై.. బై.. గణేశా..

**కాగజ్‌నగర్, -నవభూమి:-**కాగజ్‌నగర్‌లో శనివారం వినాయక నిమజ్జన వేడుకలు అంబరాన్ని అంటాయి. పట్టణంలో 150 విగ్రహాలను ఆయా వార్డుల్లో నెలకొల్పారు. శనివారం వివిధ పూజ కార్యక్రమాలను నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. అలాగే ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసుకొని గణనాథ విగ్రహాలను శోభయాత్రగా తరలించారు. పట్టణ వీధుల గుండా సాగి అనంతరం పెద్దవాగులో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దవాగులో అధికారులు క్రేన్‌ను ఏర్పాటు చేసి విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ప్రతీ విగ్రహానికి పోలీసులు ముందస్తుగానే రూట్ మ్యాప్ ఇచ్చారు. ఈ రూట్ మ్యాప్ ద్వారా విగ్రహాలను తరలించారు. నిమజ్జనం సందర్భంగా వయోబేధం లేకుండా అంతా కలిసి నృత్యాలు చేస్తూ పెద్దవాగు నిమజ్జనం చేశారు. వినాయ విగ్రహాల వద్ద ప్రముఖుల పూజలు కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం వినాయక నిమజ్జనం సందర్భంగా పట్టణ ప్రముఖులు పూజలు చేశారు. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో లారీ చౌరస్తాలో ఏర్పాటు కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కోసిని మండపంలో పూజలు చేశారు. అనంతరం పెట్రోలు పంపులో గణనాథ మండలి వద్ద భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిచంచారు.

## ముగిసిన గణేష్ నిమజ్జన శోభాయాత్రలు





**భూదాన్ పోచంపల్లి నవభూమి సెప్టెంబర్ 7:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆదివారం గణేష్ నిమజ్జన శోభాయాత్రలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన జే ఎస్ సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ఏర్పాటుచేసిన చిన్నారుల నృత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన లడ్డూ వేలం పాటలో లక్ష నలభై వేల రూపాయలకు భోగ నరసింహ కైవసం చేసుకున్నారు. అనంతరం నిమజ్జన శోభ యాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. గాంధీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల భాగంగా నిమజ్జన్న కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక రథంపై ఊరేగింపును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన లడ్డూ వేలం పాటలో అంకం మురళి లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమాలలో మాజీ కౌన్సిలర్ గుండు మధు, మాజీ ఎంపీటీసీ కర్నాటి రవీందర్, భోగ కిరణ్, భోగ మధు, గంజి రాజు, శ్రీ శ్రీ ,సాయి, భరత్, గాంధీనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు అంకంవినోద్, అంకంసాయి, నక్క శ్రీనివాస్, విశాల్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఎకరాకు, ప్రతీ రైతుకు యూరియా అందించాలి



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 7:-** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు, ప్రతి రైతుకు యూరియా అందించాలని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓలు అధికారులు, సిబ్బందితో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతీ రైతుకు, ప్రతీ ఎకరాకు యూరియా అందేవిధంగా ప్రతిఒక్కరం కృషి చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్ లో దళారులకు యూరియా అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులను ఇబ్బందులు పెట్టేందుకు కేంద్రం యూరియా కోత పెట్టి చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టె విధంగా వచ్చిన యూరియా అవసరమున్న ప్రతీ రైతుకు అందేవిధంగా ఒక ప్రణాళికతో చేయాలన్నారు. రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమని ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, రైతుల పక్షాన ఉండి రైతులకు అండగా ఉంటామన్నారు. సమావేశంలో ఇంచార్జి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి.సైదానాయక్, అడవిదేవులపల్లి, వేములపల్లి మండల వ్యవసాయ అధికారులు జి.సరిత, ఋషయేంద్రమణి, ఎఇఓలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం సంస్థకు బకాయిలు చెల్లించి 35 శాతం వాటా ప్రకటించాలి

**రామకృష్ణాపూర్-నవభూమి:** రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు బకాయిలు చెల్లించి 35 శాతం వాట ప్రకటించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ నాయకులు స్థానిక సిఐటియు కార్యాలయంలో బ్రాంచ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బ్రాంచ్ అధ్యక్ష,కార్యదర్శులు ఎస్ వెంకట స్వామి అల్లి రాజేందర్ లు మాట్లాడుతూ ఈనెల 11,12 తేదిలలో అన్ని గనులు,డిపార్ట్మెంటులలోని కార్మికులు సొంత ఇంటి కల పై ఓటింగ్ లో పాల్గొనాలని కోరారు. సంస్థకు ఎన్ని లాభాలు వచ్చాయో ప్రకటన చేసి 35% వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈనెల 15న జిఎం కార్యాలయం ఎదుట పేరిక్స్ మీద ఇన్కంటాక్స్ మినహాయించాలని, మారు పేర్లు సరి చేయాలని సంస్థకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించాలని క్లారికల్ ఎగ్జామ్ ను త్వరగా పెట్టాలని ట్రాన్స్ఫర్ పాలసీని మార్చాలని, సమస్యలపై చేయి ధర్నాల విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోబ్రాంచ్ కమిటీ నాయకులు ఆర్ రామస్వామి,ఉపాధ్యక్షులు ఏ రమేష్,నాయకులు కే సంజీవ్, డి సురేష్, మల్లేష్, కుమారస్వామి, తాజుద్దీన్, ఎన్ శ్రీధర్, ఆదర్శ్ పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
6 హైదరాబాద్
సోమవారం
08 । సెప్టెంబర్ । 2025

# దేవాలయాల పునరుద్ధరణకు సహకరించండి



**కాటారం సెప్టెంబర్06 నవభూమి:** కాటారం మండలం దామెరకుంట గ్రామ సమీపంలో గోదావరి నది తీరాన శ్రీ అన్నపూర్ణేశ్వరి కాశీ విశ్వేశ్వర దేవాలయ పునరుద్ధరణ కార్యక్రమం చేపడుతున్నట్లు దామెరకుంట దేవాలయ కమిటీ పేర్కొన్నది. ఈ దేవతల విగ్రహాలు రెండు వటవృక్షాల మధ్యలో పూర్వకాలంలో వెలిశాయని ఇట్టి ప్రదేశము మానేరు నది గోదావరి నది కలిసే చోట కలదని తెలిపారు. మానేరు అనగా మాండవ మునిచే తీసుకురాబడినదని గోదావరి నది అనగా గౌతమునిచే తీసుకురాబడినదని తెలియజేశారు. ఈ రెండు నదులు కలిసే స్థలమును మాండవ సంఘము అని అంటారన్నారు. ఇచ్చట నుండి రెండు నదులు ఉత్తర దిశగా ప్రవహించడం గొప్ప విశేషమని ఆధ్యాత్మిక గురువులు తెలియజేస్తున్నారు. ఈ మాండవి సంఘంలో స్నానమాచరించి శ్రీ అన్నపూర్ణేశ్వరి కాశీవిశ్వేశ్వర దేవాలయమును దర్శించిన వారికి ఇహమందు భుక్తి పరమందు ముక్తి పొంది మానవ జన్మలో ధన్యులై తరిస్తారని అనుభవజ్ఞులైన ఆధ్యాత్మికవేత్తలు తెలియజేస్తున్నారు. ఇట్టి విషయాలు మహా ఋషులచే రచింపబడిన కాళేశ్వరం అనుగ్రంథం నుండి స్వీకరించబడినవని దేవాలయ కమిటీ పేర్కొన్నది. ఈ ప్రదేశం కాటారం మండలం దామెరకుంట గ్రామంలో కలదన్నారు. ఇచ్చట పుష్కరునిచే స్థాపించబడిన పుష్కరేశ్వరుడను శివలింగం కలదు, కావున భక్తులు మరియు దాతలు అందరూ ముందుకు వచ్చి ఈ దేవాలయ నిర్మాణమునకు వస్తువు లేదా ధన రూపేనా సహకరించి తరించగలరని దామెరకుంట దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానిస్తున్నారు.

# విడపనకల్ మండల కేంద్రంలో ఆకస్మికంగా ఫర్టిలైజర్ షాపులలో తనిఖీ



**ఉరవకొండ-నవభూమి:** ఏడీఏ సత్యనారాయణ ఏవో పెన్నయ్య యూరియా పంపిణీ కార్యక్రమం లో భాగంగా విడపనకల్లు మండలంలో అమృత ఏజెన్సీస్ జువారి ఫార్మ్‌హబ్ఎరువుల షాపులను తనిఖీ చేసి యూరియా డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో రైతులకు పాస్‌బుక్ ఆధార్ కార్డు జిరాక్స్‌కాపీలను తీసుకొని ప్రతి రైతుకు ఒకటి లేదా రెండు బ్యాగులు యూరియా పంట దశను బట్టి పంపిణీ చేపట్టాలని తెలియజేయడమైనది. అదేవిధంగా ఎమ్మార్పీ రేట్లకు కంటే అధిక ధరలకు అమ్మకూడదని రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని ఎరువులు యజమానులకు తెలియజేయడమైనది. ఏమైనా ఫిర్యాదుల అందినచో ఆ ఎరువులు లైసెన్సులు సస్పెండ్ చేయబడతాయని కలెక్టర్ ఆదేశాల మేరకు తెలియజేయడమైనది. ఇట్లు హెచ్ పెన్నయ్య మండల వ్యవసాయ అధికారి. విడపనకల్ మండలం.

# వినాయక నిమజ్జనాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**సిరిసిల్ల సెప్టెంబర్ 7 నవభూమి బ్యూరో:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిరిసిల్లలో ఆదివారం వినాయక నిమజ్జన వేడుకలు సిరిసిల్ల మానేరు తీరంలోని బ్రిడ్జి వద్ద, ప్రేమ్ నగర్ లో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ బోటులో మానేరు నదిలో నిమజ్జన ప్రక్రియను పరిశీలించారు. ఇక్కడ సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్స్ ఫెలిసిటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి

### వరంగల్ ఎంపీ.డా.కడియం కావ్య



**జనగామ నవభూమి ప్రతినిధి:** హనుమకొండలోని రాఘవేంద్ర కన్వెన్షన్లో తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వ హించిన ప్రైవేట్ టీచర్స్ ఫెలిసిటేషన్ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసిఘనంగానివాళుల ర్పించారు. అనంతరం టీచర్లతో కలిసి ఎంపీ బతుకమ్మ ఆటను ఆడారు. ఈసందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది అని అన్నారు. విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగాతీర్చిదిద్దాల్సినబాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రైవేట్ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి రాజీ పడకుండా పని చేస్తానన్నారు. ప్రతి ఉపాధ్యాయులు వ్యక్తిగత విజయానికి కాకుండా విద్యార్థుల, సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రైవేట్ టీచర్లు ఏకమై సంస్థగా హక్కుల కోసం పోరాడాలన్నారు. ఈకార్యక్రమంలోకడియం. రామచంద్రయ్య ఐఎన్టియూసీ కూర. వెంకట్,టిజి ఎస్పిటియు ఫౌండర్ ముజీబ్ ఖాన్, ప్రెసిడెంట్ ఫర్జానా తాసీమ్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




# పాత్రికేయ సంఘాలు పాలకుల పక్షం కారాదు

- జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటిద్దాం
- సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు.
- దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్
- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



**భూపాలపల్లి,సెప్టెంబర్ 7 నవభూమి ప్రతినిధి:** జర్నలిస్టు సంఘాలు అధికార పదవుల కోసం పాలక పక్షాలకు అమ్ముడు పోతున్నాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య విమర్శించారు. జర్నలిస్టు సంఘాలు జర్నలిస్టుల పక్షాన ఉండాలే తప్ప పాలక పక్షం ఉండరాదని అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా తృతీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ.. జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతుందని, ఈ వైఖరిని జర్నలిస్టులు సమిష్టిగా ప్రతిఘటించాలని పిలుపు నిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం తగదని, సమస్యలను వెంటనే పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించ కుండా నేటికీ జాప్యం చేస్తుందని ఆయన ధ్వజ మెత్తారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం తొమ్మిదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించ లేదని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన చేరి జర్నలిస్టులకు అన్యాయం చేశాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందో, ఏం మేలు చేశారో పాలకులు, ఆ రెండు జర్నలిస్టు సంఘాలు చెప్పాలని అన్నారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ, జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్య బట్టారు. అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇండ్ల స్థలాల విషయంలో గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయమే ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతుందని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, అందుకే నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున తమ సంఘంలో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభలకు సిద్ధమవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోలుమారి గోపాల్, పంతాటి రవీందర్, సీనియర్ జర్నలిస్టు ఎండి సాదిక్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్, కార్యదర్శి బొట్ల స్వామి దాస్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పర్కాల సమ్మయ్య గౌడ్, అడ్ హక్ కమిటీ కన్వీనర్ రంజిత్, కో-కన్వీనర్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు దాముఖ కమలాకర్



**జన్నారం,నవభూమి:-** తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ను గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ మరియు డైరెక్టర్ అండ్ కమీషనర్ ద్వారా స్వీకరించిన దాముక కమలాకర్ స్కూల్ అసిస్టెంట్ ఆదివారం తల్లిదండ్రులను కలిసి వారి నుండి ఆశీర్వాదం తీసుకొని ప్రభుత్వం అందించిన అవార్డు మెడల్, సర్టిఫికెట్, 10 వేల రూపాయల చెక్ ను వారికి అందజేసి వారు నేర్పిన క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే విధానం, వృత్తి పట్ల గౌరవం విద్యార్థులు మరియు పాఠశాల పట్ల ప్రేమ కలిగి ఉండాలనే వారి చెప్పిన మాటలు మరియు నా ఉపాధ్యాయ గురువులు నేర్పిన విద్యాబుద్ధుల వలన నాకు ఈ అవార్డు రావడానికి కారణం అని వారికీ ఎల్లా వేళల రుణపడి ఉంటానని తెలిపారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు కు ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి శ్రీమతి యోగితా రానా , కమిషనర్ మరియు డైరెక్టర్ శ్రీ డాక్టర్ నవీన్ నికోలస్ %ుూుూ%కి, అడిషనల్ డైరెక్టర్ శ్రీ లింగయ్యకి, ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి కి, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ %ూా% యాదయ్యకి, మండల విద్యాధికారి శ్రీ విజయ్ కుమార్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ గుండ రాజన్న కి ఇతర విద్యాశాఖ అధికారులకు మరియు ఉత్తమ అవార్డుల కమిటీ సభ్యులకు, ఇన్ని సంవత్సరాల నా ఉపాధ్యాయ వృత్తిలో సహాయ, సహకారాలు అందజేసిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, గ్రామ పెద్దలకు మరియు యూత్ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదములు మరియు కృతజ్ఞతలు తెలిపారు.

# వేతన వెతలు..




**కాగజ్‌నగర్ -నవభూమి:-** చాలీ చాలని వేతనాలతో నెట్టుకొస్తున్న కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికుల పరిస్థితి దయనీయంగా తయారైంది. కాగజ్‌నగర్ మున్సిపల్ కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. పూట గడవక అప్పులు చేయాల్సి వస్తోంది. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు, ఎమ్మెల్సీ దండె విఠల్‌ను కలిసి విన్నవించారు. నోటీసులు, వినతిపత్రాలు అందిస్తున్నా ఏ నెల కూడా సక్రమంగా వేతనాలు తమకు రావడం లేదని వారు వాపోతున్నారు. ప్రతీసారి పండుగ పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలకు పాఠశాలలు ప్రారంభమయినప్పటి నుంచి పుస్తకాలు, దుస్తులు, పాఠశాల ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబపోషణ భారమై నెలవారీ ఇంటి ఖర్చులు, కిరాణా సరుకుల కోసం అప్పులు చేయాల్సి వస్తోంది. అలాగే దీంతో పాటు 1.5 కోట్ల రూపాయల పీఎఫ్ బకాయిలున్నట్లు కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుల సంఘం అధ్యక్షుడు శంకర్ పేర్కొంటున్నారు. మే నెలలో సమ్మె నోటీసులు అందించి, ఆందోళన చేశామని అప్పుడు ఒక్క నెల వేతనం అందించారన్నారు. తిరిగి జూన్, జూలై, ఆగస్టు నెలల వేతనం ఇవ్వాల్సి ఉందని ఎవరూ పట్టించుకోవడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 196 కుటుంబాలకు నిత్యం నరకమే కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో కాంట్రాక్టు పద్ధతిలో 141 మంది పారిశుధ్య, 55 మంది విద్యుత్, మంచినీరు, బిల్లులు వసూళ్లు, కార్యాలయ సిబ్బంది, తదితర పనులు చేస్తున్నారు. వీరికి నెలనెలా వేతనాలు అందకపోవడంతో పాటు జీతాల నుంచి ఈఎస్‌ఐ, పీఎఫ్ కోత విధిస్తున్నారు. కానీ డబ్బులు జమ చేయకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీసారి సమ్మె చేయందే జీతాలు చెల్లించడం లేదు. నిధుల కొరత కారణంగా వేతనాలు చెల్లించలేని పరిస్థితి ఉందని అధికారులు పేర్కొంటున్నారు. గతంలోనూ ఈఎస్‌ఐ, పీఎఫ్ పేరిట కోత విధించిన డబ్బులు జమ చేయాలని మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదు. దీంతో కార్మిక కుటుంబాలకు భద్రత కరువైంది. భద్రత కరువు కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులకు ఈఎస్‌ఐ, పీఎఫ్ జమ చేయకపోవడం వలన వ్యాధుల బారిన పడిన కార్మికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వేతనాల్లో కోత విధించిన ఈఎస్‌ఐ కాంట్రిబ్యూషన్ నెలవారీగా ఆయా సంస్థలకు చెల్లించాలని ఆందోళన చేసిన ప్రతీ సారి చెప్పినా ఫలితం ఉండడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈఎస్‌ఐ చెల్లింపులు లేకపోవడంతో కార్మికుల కుటుంబసభ్యులకు చికిత్సకు దూరం అయ్యారని, వెంటనే ఈఎస్‌ఐ, పీఎఫ్ బకాయిలు చెల్లించాలని కోరుతున్నారు. ప్రతీ యేట ఆందోళన బాట పట్టందే వేతనాలు చెల్లించడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం కూడా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందనీ, గణేష్ నవరాత్రులు, నిమజ్జనం తదితర పండుగల దృష్ట్యా సమ్మె ఆలోచన విరమించుకోవాలని వారు సూచించడంతో కార్మిక సంఘం నాయకులు వెనక్కి తగ్గారు. రానున్న దసరా, దీపావళి పండుగలను దృష్టిలో ఉంచుకొని వెంటనే తమ వేతనాలు మంజూరు అయ్యేలా కృషిచేయాలని కోరుతున్నారు. ఇరిగిరాల శంకర్, అధ్యక్షుడు, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు) ప్రతీ సారి సమ్మె చేయందే వేతనాలు ఇవ్వని పరిస్థితి ఉంది. కాగజ్‌నగర్ మున్సిపల్ కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉంది. కలెక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)లకు వినతిపత్రాలు అందించాం. ఎమ్మెల్యేని కలిసి మొరపెట్టుకోగా సీడీఎంఎతో మాట్లాడారు. అదనపు నిధులు మంజూరు చేస్తే తప్ప జీతాలు ఇవ్వలేని దుస్థితి ఉంది. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు చొరవ తీసుకొని సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలి. కుటుంబ పోషణ భారంగా మారింది.

# లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

**దహెగాం, -నవభూమి:-** మండల కేంద్రంలోని రైతు వేదికలో 37 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు శనివారం మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెసరికుంట, మొట్లగూడ గ్రామపంచాయతీ భవనాలు జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం కింద మంజూరయ్యాయని, త్వరలోనే వాటికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు. కల్వాడ, ఒడ్డుగూడ, మధ్య డబుల్ రోడ్డు, పీపీ రావు కాలనీ నుంచి సుర్దాపూర్ మధ్య బీటీ రోడ్డు మంజూరు అయ్యాయని, త్వరలో ఆ పనులు కూడా మొదలు పెడతామని తెలిపారు. పంటనష్టం జరిగిన రైతులు అధైర్యపడొద్దని అందరికీ పంట నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేందర్, తహసీల్దార్ షరీఫ్, ఎంపీవో రవికుమార్, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిగౌడ్, బీజేపీ నాయకులు ధనుంజయ్, దామోదర్, ప్రభాకర్‌గౌడ్, డైరెక్టర్ శ్రీనివాస్, శంకర్, శంకర్‌గౌడ్, సత్తయ్య, శ్రీనివాస్‌గౌడ్, సంజీవ్, సత్యం, ఇస్తారి, వనజ, రోషన్, వెంకన్న, సురేష్‌గౌడ్, రాజు, రాకేష్, సదయ్య, శ్రీకాంత్, రాజన్న, వెంకన్న, పరమేశ్, మల్లేష్, లక్మాజీ, అహ్మద్ పాల్గొన్నారు.

# దేవాదుల కెనాల్ కాల్వలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**జనగామ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్(07):** జనగామమండలం ఎర్రకుంట తండా పెద్దపహాడ్ గ్రామాల మధ్యలో ఉన్న దేవాదుల కెనాల్ కాల్వ గత4రోజుల క్రితం గండి పడడంతో రైతులకు ఇబ్బందులు రాకుండాచూడాలనే ఉద్దేశంతో అక్కడ ప్రదేశంలో మట్టి పోసిన కాంగ్రెస్నాయకులు చనువు చేపించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించే విధంగా అధికారులతో అందుబాటులో ఉంటూ రైతులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా కెనాల్ కాల్వలుఎక్కడకూడాగండి పడకుండా పక్కన ఉన్న రైతులు చూసుకోవాలనితెలిపారు. ఈకార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, బనుక శివరాజ్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు, ఏఎంసీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్, ఎర్రకుంటతండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ నాయక్, పెద్దపహాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెడల మల్లేష్, మాజీఎంపీటీసీ తుపాకుల రాములు, లష్కర్ ఉప్పలయ్య ,రైతులు బెజడి సిద్ధులు, చండీ నర్సింహులు, భాస్కర్, మధు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి గ్రామాన భాజపా జెండా ఎగురవేయాలి

### మండల సంయోజక్ వడ్లకొండ రవి



**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 07:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలో భాజపా గ్రామ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం గ్రామ అధ్యక్షులు ముస్కు ఉప్పలయ్య అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథిగా మండల సంయోజక్ వడ్లకొండ రవి పాల్గొని మాట్లాడుతూ,, ప్రతీ గ్రామంలో ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలలో భాజపా జెండా ఎగురవేయాలని, ఆ దిశగా ప్రతీ కార్యకర్త పని చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భాజపా వైపు చూస్తున్నారని, ప్రజలని కమలం గుర్తుకు వోట్ వేస్తే గ్రామం అభివృద్ధి చెందుతుంది అని అవగాహన పర్చాలని అన్నారు. ఈ సమావేశం ఎంపీటీసీ ప్రవాస్ యోజనలో భాగంగా నిర్వహించామ ని, దీనితో పాటు ఈరవెన్ను, గూడూరు, తిరుమలగిరి, పాలకుర్తి గ్రామాలలో చాయిపే చర్చా, దేవాలయ సందర్శన, మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, మండల అధ్యక్షులు మారం రవికుమార్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వార్, జిల్లా నాయకులు కసోజు సమ్మయ్య చారి, మండల ఉపాధ్యక్షులు కొడిశాల యాదగిరి, లకావత్ రవి, అమరేందర్, ఈర్ల రాజు, రాజు, శ్రీనివాస్, శంకర్, వినయ్, సతీష్, నాయకులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



**భూపాలపల్లి,సెప్టెంబర్ 7 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా తృతీయ మహాసభ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా బండారి రాజు(హెచ్ ఎం టీవీ), ఉపాధ్యక్షులుగా కటకం రాజు (ఆంధ్రప్రభ), నాగుల సంతోష్(విజయక్రాంతి), తోట చంద్రశేఖర్(విజన్ ఆంధ్ర), కార్యదర్శి మార్క మురళీకృష్ణ (మెట్రో ఈవెనింగ్), సహాయ కార్యదర్శి పిల్లి రామలింగం (సీ 2 తెలంగాణ), బాసాని రాజబాబు (ఐన్యూస్), కోశాధికారి గుర్రపు రాజేందర్(మనం), కార్యవర్గ సభ్యులు మైదం మహేష్, దేవేంద్ర చారి, సదాశివ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గైని రమేష్ (వార్త), పెండ్యాల రంజిత్(వీ6), నేషనల్ కౌన్సిల్ సభ్యులు పర్కాల సమ్మయ్య తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# గ్రామ పాలన అధికారులుగా ఎంపిక

**మహాముత్తారం సెప్టెంబర్07 నవభూమి:** మహాముత్తారం మండలానికి చెందిన మొత్తం ఎనిమిది మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారులు(జీపీవో) గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు హైదరాబాదులో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఎంపికైన వారిలో మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన లింగమల్ల కరుణాకర్, లింగమల్ల వెంకటేష్, పెగడపల్లి గ్రామానికి చెందిన వావిళ్ళ రవీందర్, రెడ్డిపల్లి మానేటి రాజేందర్ లు ఉన్నారు. ఈ సందర్భంగా వారు ఆనందం వ్యక్తం చేశారు.



